https://epaper.eenadu.net

ఛాంపియన్ ట్రోఫీ అందుకుంటున్న దేవాన్స్

ప్రపంచ యోగా పోటీల్లో ప్రతిభ

తుని, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థి బండారు దేవాన్స్ నాయుడు ప్రపంచ యోగా పోటీల్లో ప్రతిభచూపాడని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈనెల 16-19 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన 11వ ప్రపంచ యోగా పోటీల్లో విద్యార్థి పాల్గొన్నాడన్నారు. పోటీల్లో ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ యోగా విభాగాల్లో ప్రథమ స్థానాలు కైవసం చేసుకుని 'ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్' టైటిల్ సాధించాడన్నారు. ప్రతిభ చూపిన దేవాన్స్‌కు విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వికె నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, ప్రిన్సిపల్ కుమ్మమూరు రవి, యోగా గురువులు సురేష్, జయంతి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్‌లో పతకాలు

పిఠాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పిఠాపురం బాక్సర్లు ప్రతిభ కనబరిచారని కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం వారిని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షుడు కృపారావు తదితరులు అభినందించారు. విశాఖపట్నంలో ఈ నెల 16 నుంచి 18 వరకు శాప్ ఆధ్వర్యంలో ఏపీ లీగ్ అండర్-19 బాలికల బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పిఠాపురానికి చెందిన జె.ఐశ్వర్య సూర్యదీపిక(రజతం), పి.నిర్మల(కాంస్యం) సాధించారన్నారు.

అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నోరూరించే మామిడి తాండ్ర

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఆత్రేయపురంలో పెరిగిన తయారీ

ఆత్రేయపురం.. ఈపేరు చెప్పగానే రక్కున గుర్తొచ్చేది పూతరేకులే. వేసవిలో విరివిగా లభించే మామిడిపండ్ల నుంచి తాండ్ర తయారీకి కూడా ఈ ప్రాంతం ప్రసిద్ధే. రుచి కూడా ప్రత్యేకం.. ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి సహజసిద్ధంగా తయారుచేయడం గ్రామస్థుల ప్రత్యేకత. మామిడిగుజ్జు, పంచదార మాత్రమే ఉపయోగించి మిశ్రమాన్ని చాపలపై పోసి ఎండలో ఆరబెట్టి సంప్రదాయబద్ధంగా పొరలుగా వేస్తారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామమంతా తాండ్ర తయారీతో పసుపుమయంగా మారింది.

తయారీకి 25 రోజులు..

తాండ్ర తయారీకి సుమారు 25 రోజుల పాటు సమయం పడుతుంది. తయారీదారులు ఒకవైపు పొరవేసి ఎండబెడతారు. మళ్లీ తిరగేసి ఎండేలా చేస్తారు. ముడి పదార్థాల ధరల పెరగడం, కూలీల కొరత, మార్కెటింగ్ సమస్యల కారణాలతో పరిశ్రమ సతమతమవుతోంది.

ఏప్రిల్‌లో మొదలై..

వాడపల్లి గ్రామంలో సుమారు 100 కుటుంబాలకు ఇదే జీవనాధారం. ఏటా ఏప్రిల్‌లో మొదలుపెట్టి జూన్ నెలాఖరు వరకు తయారీ కొనసాగిస్తారు. కర్రలతో చిన్నపాటి పందిళ్లు వేసి వాటిపై తాటాకు, ఇతర ఆకుల చాపలు పరుస్తారు. కలెక్టర్ కోలంగోవా, రసాలతో పాటు ఇతర రకాలు మామిడి పండ్ల నుంచి రసం తీసి పంచదార కలిపి చాపలపై చేతులతో పూస్తారు. అలా పొరలుగా ఏర్పడ్డాక ముక్కలుగా కోసి ప్యాకింగ్ చేసి ఉత్తరాంధ్రలోని జిల్లాలతో పాటు విజయవాడ, బరంపురం, హైదరాబాద్, కోల్‌కతా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. గ్రామంలో 15 లారీల సరకు అంటే 225 టన్నుల వరకు తాండ్ర తయారు చేస్తారు. తక్కువ మొత్తంలో తయారుచేసే వారు స్థానికంగా విక్రయిస్తారు. ప్రస్తుతం ఉత్పత్తిదారుల వద్ద హోల్‌సేల్‌గా కిలో రూ. 180 ఉండగా బహిరంగ మార్కెట్‌లో రూ. 200 నుంచి 300 వరకు పలుకుతోంది.

చాపలపై మామిడిగుజ్జు పూస్తున్న తయారీదారులు

నిత్యావసర వస్తువుగా..

మన రాష్ట్రంలో మామిడితాండ్రను మిఠాయిగానే తింటారు కానీ ఒడిశా, బిహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో తాండ్ర నిత్యావసర వస్తువుగా ఇళ్లలో వాడుతున్నారు. రోజూ మూడు పూటలా తినేలా ఆయా ప్రజలు అలవాటు చేసుకున్నారు. కొందరు అల్పాహారంలో చట్నీగా, బర్గర్ మధ్యలో మామిడితాండ్ర పొరలు పెట్టి తింటారు.

శీతల గిడ్డంగులు ఏర్పాటుచేస్తే మేలు..

గ్రామంలో శీతల గిడ్డంగులు లేకపోవడం పెద్దలోటు. ఈ కారణంగా రాజమహేంద్రవరం వంటి పట్టణాలకు తరలించి ఆయా కేంద్రాల్లో నిల్వచేసుకుంటున్నామని వ్యాపారి మల్లవరపు రమేష్ చెప్పారు. అధికారులు స్పందించి శీతలగిడ్డంగి సౌకర్యం కల్పిస్తే తయారీదారులకు మేలు చేసినట్లవుతుందన్నారు.

ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAHMUNDRY

Advt. No.AKNU/Exam/2026/01 Dt: 16.05.2026

e-TENDER NOTICE

Online tenders are invited for the supply of Examination stationery to Adikavi Nannaya University, Rajamahendravaram from the firms up to 01.00 pm on or before 01-06-2026 through e-Procurement. Details are provided in the website https://tender.apeprocurement.gov.in

-REGISTRAR

దోచేస్తున్నానని ప్రచారం చేస్తున్నవారు నిరూపించాలి

జగ్గంపేట శాసనసభ్యుడు నెహ్రూ

ఎన్ని ఉన్నాయో, వాటన్నింటికీ వీలున్నంతవరకు గ్రాసం సమీకరించి పంపించడం జరిగిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. తాను పోగుచేసి అమ్మేసినట్లు కొన్ని ప్రసార సాధనాలు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తంచేశారు.. తాను దేశం మీదపడి దోచేస్తున్నానంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఎవరి వద్ద లీసుకున్నానో నిరూపించాలని డిమాండ్ చేశారు. మంగళవారం తాళ్లూరు ఎత్తిపోతల పథకం పనుల శంకుస్థాపన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన 47 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇలా లేదని, కావాలని కొంతమంది ఈ తరహా దాడిచేస్తున్నారన్నారు. ఎవరు ఇలా చేయిస్తున్నారో తెలుసన్నారు. దేనినైనా ఆధారాలతో నిరూపించాలని, తగిన సాక్ష్యాలు చూపించాలన్నారు. తప్పయితే తానే తలొగ్గుతానని, లేదంటే వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో తెదేపా నాయకులు పోతుల మోహనరావు, కె. రాజా, జీను మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై శంకుస్థాపనకు..

తాళ్లూరు ఎత్తిపోతల పథకం పనుల శంకుస్థాపనకు ట్రాక్టర్‌పై వస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ. రావులమ్మనగర్‌లోని తెదేపా కార్యాలయం నుంచి 5 కి.మీ దూరం ట్రాక్టర్ నడుపుతూ చేరుకున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

'వైకాపా మారణకాండకు సుబ్రహ్మణ్యం హత్యే నిదర్శనం'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో దళితులపై జరిగిన మారణకాండకు వీధి సుబ్రహ్మణ్యం, డా. సుధాకర్ మరణాలే నిదర్శనమని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం నాలుగో వర్ధంతిని కాకినాడ, రాజమహేంద్రవరం, సామర్లకోట తదితర ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించారు. కాకినాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు పాల్గొని సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంతబాబు నేరస్థుడని తెలిసి కూడా అతడిని జగన్ తన వెంట తిప్పుకొంటున్నారని ఆరోపించారు. దళితులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఏకైక పార్టీ వైకాపా అని విమర్శించారు. అసైన్డ్ భూములు లాక్కుకుని, వారిని నట్టేట ముంచారన్నారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, తెదేపా నాయకులు అంబటి చిన్న, మల్లిపూడి వీరు, సీకోటి అప్పలకొండ, పలివెల రవి, బంగారు సత్యనారాయణ, పోలపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే కొండబాబు, దళిత నాయకులు

అనంతబాబును కఠినంగా శిక్షించాలి : దళిత సంఘాల డిమాండ్

సామర్లకోట: కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు న్యాయస్థానం ఉరిశిక్ష విధించాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం సామర్లకోట బలుసులపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలతో ధర్నా చేశారు. ఎంఎంజేఎస్ నాయకుడు కుమార్ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు దళితులపై రాష్ట్రంలో అనేక దాడులు, అన్యాయాలు జరిగాయన్నారు. వీధి సుబ్రహ్మణ్యం కేసులో అనంతబాబును కాపాడేందుకు గత వైకాపా ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. నిరసనలో నాయకులు గుడాల శంకర్, బుజ్జి, సర్రయ్య, దాట్ల శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకుల నిరసన

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SARB-II బ్రాంచ్ (20945), ఇ.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టీసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 080.

Appendix - IV-A [See to rule 8 (6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి ఋణగ్రహీత: 1. మెస్సర్స్ క్రియాన్ ఇంజనీర్స్ మరియు కాంట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN U45500TG2018PTC123050), ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ కేత పూర్ణ వెంకట ప్రసాద్, తండ్రి: కేత రామచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ (DIN 08087876), శ్రీమతి లలిత యదకుల, భర్త: రాజేంద్ర రెడ్డి (డైరెక్టర్) (DIN 08115027), ప్లాట్ నెం.204, ప్లాట్ నెం.76, విష్ణు పెరల్ అపార్ట్‌మెంట్, కావూరి హిల్స్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ. వేరొక చిరునామా: #12-6-2/230, ప్లాట్ నెం.409, వెంకట పుష్ప టవర్స్, టివిఆర్ నగర్, కూకటపల్లి, హైదరాబాద్-500072. 2.శ్రీ కేత పూర్ణ వెంకట ప్రసాద్, తండ్రి: కేత రామచంద్రరావు (లేటు కేత లీలావతి, హామీదారు యొక్క హామీదారు & లీగల్ వారసులు), ప్లాట్ నెం.204, ప్లాట్ నెం.76, విష్ణు పెరల్ అపార్ట్‌మెంట్, కావూరి హిల్స్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ. 3. శ్రీమతి లలిత యదకుల (హామీదారు), భర్త: రాజేంద్ర రెడ్డి, ఇంటి నెం.9-8/1, రెడ్డిపల్లి గ్రామం, ఖమ్మం (రూరల్), ఖమ్మం-507003. 4.శ్రీమతి పద్మ లక్ష్మీ కేత (హామీదారు), భర్త: కేత పూర్ణ వెంకట ప్రసాద్, #3-16ఎ-91, బర్మాకాలనీ రోడ్డు ఎదురుగా, ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుక, కాకినాడ అర్బన్, తూర్పుగోదావరి-533003, 5.శ్రీ కేత రవి చంద్ర కుమార్ (లేటు కేత లీలావతి, హామీదారు యొక్క లీగల్ వారసులు), #3-16ఎ-91, బర్మాకాలనీ రోడ్డు ఎదురుగా, ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుక, కాకినాడ అర్బన్, తూర్పుగోదావరి-533003, 6.శ్రీమతి పేచెట్టి పద్మజాదేవి (లేటు కేత లీలావతి, హామీదారు యొక్క లీగల్ వారసులు), #3-16ఎ-91, బర్మాకాలనీ రోడ్డు ఎదురుగా, ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుక, కాకినాడ అర్బన్, తూర్పుగోదావరి-533003 వారి నుండి రావలసిన బకాయి మొత్తము రూ.1,96,95,791/- (అక్షరాల ఒక కోటి తొంభై ఆరు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఛార్జ్‌లో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 17-06-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 17-06-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.30 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:20-05-2026 నుండి 16-06-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూలు ఆస్తి వివరములు : ఆస్తి ఐడి - SBIN78880883957

షెడ్యూలు ఆస్తి-1 (ఎ): తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సిటీ మరియు మండలం, డి.నెం.3-16ఎ-91, సర్వే నెం.142, ప్లాటు నెం.99లోని 235.33 చ॥గ॥లు లేదా 196.18 చ॥మీ॥లు (సేల్ డీడ్ ప్రకారం) విస్తీర్ణం/కొలతలతో గల ఖాళీ స్థలం తూర్పుగోదావరి, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, గిఫ్ట్ డీడ్ నెం.655/1982, తేది:21.01.1982 మరియు ఎంఓడి నెం.7999/2020, తేది:22.10.2020 ప్రకారం శ్రీమతి కేత లీలావతి (హామీదారు), భర్త: రామచంద్ర రావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.106, పడమర: ప్లాటు నెం-రోడ్డు, ఉత్తరం: కొనుగోలుదారునికి చెందిన ప్లాటు, దక్షిణం : ప్లాటు నెం.98.

షెడ్యూలు ఆస్తి-1 (బి): తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సిటీ మరియు మండలం, డి.నెం.3-16ఎ-91, సర్వే నెం.142, ప్లాటు నెం.100లోని 237.8 చ॥గ॥లు లేదా 196.18 చ॥మీ॥లు (సేల్ డీడ్ ప్రకారం) విస్తీర్ణం/కొలతలతో గల ఖాళీ స్థలం తూర్పుగోదావరి, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, సేల్ డీడ్ నెం.1753/1989, తేది:07.04.1979 మరియు ఎంఓడి నెం.7999/2020, తేది:22.10.2020 ప్రకారం శ్రీమతి కేత లీలావతి (హామీదారు), భర్త: రామచంద్ర రావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.105, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.101, దక్షిణం : ప్లాటు నెం.99.

గమనిక : దరఖాస్తుదారు పైన పేర్కొన్న షెడ్యూల్ 1 (ఎ) మరియు 1(బి)లో ఉన్న ఖాళీ స్థలాల ఐటమ్స్, అనగా ప్లాట్ నంబర్లు 99 & 100 (235.1/3 చ॥గ॥లు + 237.8 చ॥గ॥లు)ను కలిపి, అందులో ఆర్‌సిసి పై కప్పుతో కూడిన భవనాన్ని నిర్మించి, దానికి ఇంటి నెం.3-16/ఎ-91 కేటాయించబడినది.

రిజర్వు ధర : రూ.1,46,00,000/- ధరావత్తు : రూ.14,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

♦దయచేసి గమనించండి హైదరాబాద్ లోని గౌరవనీయ డిఆర్‌టి-1 నందు ఎస్ఎ నెం.282/2025 పెండింగ్‌లో ఉన్నది.

♦SARFAESI చట్టం (సవరించబడినది)లోని రూల్ 8(6) ప్రకారం 15 రోజుల చట్టబద్ధమైన విక్రయ నోటీసు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1. సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు.
2. సెక్యూర్డ్ ఆస్తి అమ్మకానికి సంబంధించి రిజర్వు ధర మరియు రిజర్వు ధరలో 10% (పది శాతం) ధరావత్తు (EMD) షెడ్యూలులో పేర్కొన్న విధంగా నిర్ణయించబడినది.
3. ఆన్‌లైన్ నగదు బదిలీ కొరకు NO LIEN ఖాతా నెంబరు / IFS కోడ్ మొ॥నవి దిగువ తెలుపబడినవి - ఖాతా పేరు - ఎస్‌బిఐ, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఖాతా నెంబరు - 52013038332, IFS Code – SBIN0020740, బ్రాంచ్ పేరు - NRI బ్రాంచ్ హిమాయత్ నగర్.
4. నిబంధనలు మరియు షరతులతో కూడిన టెండర్ / బిడ్ ఫారమ్‌ను (https://www.baanknet.com) వెబ్‌సైట్ నుండి (PSB Alliance Pvt Ltd) ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చు. ఆసక్తి గల కొనుగోలుదారులు తమ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడితో (https://www.baanknet.com) (PSB Alliance Pvt Ltd) పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం e-KYC పూర్తి చేసిన తర్వాత, ఇ-వేలం తేది మరియు సమయానికి ముందుగా, బిడ్డర్లు / కొనుగోలుదారులు తమ ఇ-వ్యాలెట్‌లో EMD మొత్తాన్ని బదిలీ చేయాలి. e-KYC నమోదు మరియు ఇ-వ్యాలెట్ లో EMD బదిలీ ప్రక్రియలు వేలమునకు ముందే పూర్తి చేయాలి. చివర క్షణంలో బిడ్డింగ్ చేయడం నివారించవలెను. ఇంటర్నెట్ వైఫల్యం / విద్యుత్ అంతరాయం వంటి కారణాల వల్ల నిర్వహణ లోపాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గానీ, సర్వీస్ ప్రొవైడర్ గానీ బాధ్యత వహించవు. అందువల్ల, బిడ్డర్లు అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు (విద్యుత్ బ్యాకప్ మొదలైనవి) ముందుగానే చేసుకొని, వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగునట్లు చూసుకొనవలెను.
5. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరములు ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయినను ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం యేయ ఆస్తి యొక్క టైటిల్ & క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను.
6. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి హామీ లేదా ప్రతినిధిత్వంగా పరిగణించబడదు మరియు అలా భావించకూడదు. ఈ ప్రకటన ప్రధాన షరతులకు లోబడి ఉంటుంది.
7. బిడ్ సమర్పించే ముందు ఆస్తి మరియు దాని వివరాలను పరిశీలించి సంతృప్తి చెందడం బిడ్డర్ల బాధ్యత. వేలమునకు ఉంచిన ఆస్తుల పరిశీలనకు, ఆస్తి వివరాల్లో పేర్కొన్న ప్రదేశాలలో, ఆసక్తి గల బిడ్డర్లకు అనుమతి ఇవ్వబడుతుంది.
8. అత్యధిక బిడ్‌ను అంగీకరించాల్సిన బాధ్యత అధీకృత అధికారికి లేదు. ఎలాంటి కారణం తెలియజేయకుండా, ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించే లేదా తిరస్కరించే, అలాగే ఇ-వేలమును వాయిదా వేయు / నిలిపివేయు / రద్దు చేయు సంపూర్ణ అధికారం అధీకృత అధికారికి ఉంటుంది.
9. EMD జమ చేయవలసిన తేదీ లేదా ఇ-వేలము తేదీ సెలవు దినముగా ప్రకటించబడితే, ఆ తేదీ స్వయంచాలకంగా తదుపరి పని దినానికి పొడిగించబడుతుంది.
10. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన జరుగుతుంది. ఆస్తిపై ఉన్న భారాలు, చట్టబద్ధ బాధ్యతలు మొదలైన వాటికి సంబంధించి బ్యాంక్ ఎలాంటి హామీలు ఇవ్వదు. పన్నులు, GST నమోదు ఛార్జీలు మొదలైన అన్ని చట్టబద్ధ బాకీలను విజయవంతమైన బిడ్డరు భరించాలి.
11. ఋణగ్రహీతలు / హామీదారులు ఇ-వేలం తేదీకి ముందు పైన పేర్కొన్న మొత్తాన్ని ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా దీని ద్వారా తెలియజేయబడుచున్నది. అలా చేయని పక్షంలో ఆస్తి వేలం/విక్రయం చేయబడుతుంది మరియు మిగిలిన బాకీలు ఉంటే, వాటిని వడ్డీ మరియు ఖర్చులతో సహా వసూలు చేయబడుతుంది.
12. బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ (PSB Alliance Pvt Ltd) వెబ్‌సైట్ (https://www.baanknet.com) ను సందర్శించవలసినదిగా సూచించబడుచున్నది. సాంకేతిక సహాయం కొరకు PSB Alliance Pvt Ltd హెల్ప్ డెస్క్ నెం.82912 20220కు కాల్ చేయవచ్చు. లేదా support.baanknet@psballiance.com కు ఇ-మెయిల్ పంపవచ్చు. నమోదు స్థితి మరియు EMD స్థితి వివరాల కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు, ఫోటోలు మరియు వేలం నిబంధనలు తెలుసుకోవడానికి https://www.baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం హెల్ప్‌డెస్క్ నెం.82912 20220 ను సంప్రదించవచ్చు.
13. వెబ్‌సైట్ https://www.baanknet.com లో ఆస్తి వెతుకుతున్నప్పుడు, పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించవలసినదిగా బిడ్డర్లకు సూచించబడుచున్నది.
14. దయచేసి ఇతర వివరముల కొరకు శ్రీ ప్రదీప్ దాసే, చీఫ్ మేనేజర్, కాంటాక్ట్ నెంబర్: 88864 40097, 93939 44595 & శ్రీ సరోజ్ మిశ్రా, చీఫ్ మేనేజర్, కాంటాక్ట్ నెంబర్ : 97054 93097 ను సంప్రదించగలరు. మీరు ఇ-మెయిల్ sbi.20945@sbi.co.in ద్వారా కూడా మమ్మల్ని సంప్రదించవచ్చును.

తేది: 19-05-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పెద్దాపురంలో స్వర్ణకారుల బంద్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న స్వర్ణకారులు

పెద్దాపురం: రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపు మేరకు మంగళవారం పెద్దాపురం పట్టణంలో స్వర్ణకారుల సంఘం బంద్ నిర్వహించింది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తాళాబత్తుల సాయి మాట్లాడుతూ ఏడాదిపాటు బంగారం కొనుగోలు చేయొద్దనే ప్రధాని పిలుపుతో అంతంత మాత్రంగా ఉన్న స్వర్ణకారుల వృత్తి మరింత దిగజారిపోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అంతకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామిని కలిసి వినతి పత్రం అందించారు. ప్రభాకర్, సత్తిబాబు, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

భక్తులకు సంతృప్తికరంగా సౌకర్యాలు

అన్నవరం, న్యూస్‌టుడే: భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. భక్తుల సంఖ్య, ఆదాయం గణనీయంగా పెరిగింది. వసతులు, దర్శనాలు, పారిశుద్ధ్యం, అన్నదానం, ప్రసాదాల నాణ్యతపై దృష్టిసారించి ఆయా అంశాలపై భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. లోపాలు గుర్తించి సరిచేసేలా పలు ఆదేశాలిస్తున్నారు. అన్నవరం, వాడపల్లి, తలుపులమ్మ లోవ ఆలయాల అధికారులతో దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్ విజయవాడలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇందులో ఈవోలు చక్రధరరావు, విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు. బృహత్తర ప్రణాళికపై ఇక్కడ చర్చ జరిగింది.



అన్నవరం ఆలయం

2025-26లో భక్తులు, ఆదాయం ఇలా

ఆలయం	ఆదాయం (రూ.కోట్లలో)	భక్తులు (లక్షల్లో)
అన్నవరం	82.80	57.87
వాడపల్లి	56.48	85.80
లోవ	9.43	23.90

గత ఆరు నెలల్లో భక్తుల నుంచి అభిప్రాయ సేకరణలో సంతృప్తి శాతం (సరాసరి) (లక్ష్యం 80 శాతం)

అన్నవరం	72.8
వాడపల్లి	71.2
లోవ	68.9

ప్రధానాలయాల్లో వసతులపై ఆదేశాలు

సూచనలివి..

- **అన్నవరం:** దర్శనాల సంతృప్తిశాతం 76.8 ఇక్కడి పరిశుభ్రత ఆమోదయోగ్య స్థాయిలో ఉంది. తాగునీరు, సౌకర్యాలు తగినంత ఉన్నాయి. ప్రసాదం నాణ్యత ఇంకా మెరుగుపడాలి. నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాల నిఘా ఉంచాలి. భక్తుల అభిప్రాయం తెలుసుకుని 48 గంటల్లో చర్యలు తీసుకోవాలి.
- **వాడపల్లి:** దర్శనాల సంతృప్తి శాతం 74.3 వద్ద ఉంది. క్యూ నిర్వహణ మెరుగుపడాలి. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలి. ప్రసాదం నాణ్యత పెరగాలి.
- **లోవ:** దర్శనాల సంతృప్తి స్థాయి 75.3 శాతం బాగుంది. పారిశుద్ధ్యం మెరుగుపడాలి. ప్రసాదం నాణ్యత మెరుగుదల అవసరం. సంతృప్తి శాతం పెరగాలి.

జూన్ 25న కల్యాణ మహోత్సవాలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామి ఆలయాల క్షేత్రపాలకులైన రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్స